# భారతీయ జనతా పార్టీ బలోపేతానికి

# సమిష్టిగా కృషి చేయాలి

## -స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా బిజెపి లోకి చేరికలు.

## -అభిరుచి మధు సమక్షంలో కమలం గూటికి రుషికేశవ రెడ్డి

**-క్రాంతినగర్, బొమ్మలసత్రంలో పార్టీ పతాకావిష్కరణ. -కాంతి నగర్ లో 400 మంది తో కలిసి ఇంటింటి పర్యటన.**











**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:**
నంద్యాల జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేరికల పర్వం కొనసాగుతోంది. పట్టణంలోని క్రాంతినగర్ ప్రాంతానికి చెందిన రుషికేశవ రెడ్డి ఆదివారం తన అనుచరులు, సన్నిహితులతో కలిసి భాజపా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు సమక్షంలో పార్టీలో చేరారు. అభిరుచి మధు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**పతాకావిష్కరణ.. వార్డు పర్యటన:**
ఈ సందర్భంగా బొమ్మలసత్రం, క్రాంతినగర్ ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం భాజపా సీనియర్ నాయకులు కశెట్టి కృష్ణమూర్తి, ఖాదరాబాద్ నరసింహారావు, డా. ఇంటి ఆదినారాయణ, మేడా మురళీధర్, బెక్కెం నాగేశ్వర్ రెడ్డి కశెట్టి చంద్ర శేఖర్, నిమ్మకాయల సుధాకర్, పసుపుల రవీంద్ర కుమార్ మరియు 400 మంది తో కలిసి క్రాంతినగర్ వార్డులో ఇంటింటి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ కి బలమని,పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువత, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం శుభపరిణామమని అభిరుచి మధు పేర్కొన్నారు. ఢిల్లీ పార్టీని నంద్యాల జిల్లా లోని ప్రతి గల్లీ లో బలోపేతం చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికలలోతమ సత్తా చాటడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

రుషికేశవ రెడ్డితో పాటు వెంకటేశ్వర రెడ్డి, దత్తన్న, సంపత్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, ఆంజనేయులు, పెద్దయ్య, సాయి, రోహిత్, సుమంత్, జితేంద్ర, వెంకట్ రెడ్డి సహా సుమారు 300 మంది భాజపా తీర్థం పుచ్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా, పట్టణ కమిటీ నాయకులు, సీనియర్ నేతలు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.




